www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 23 | ఏప్రిల్ | 2025
పేజీలు 8

**ప్రపంచ గమనాన్ని మార్చిన మహనీయుడు లెనిన్ : బాగం**



-లెనిన్ జయంతి సందర్భంగా ఘన నివాళి

2 లో

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి





- ప్రథమ సంవత్సరంలో 71.15 శాతం ఉత్తీర్ణత
-ద్వితీయ సంవత్సరంలో 77.69 శాతం ఉత్తీర్ణత
-ద్వితీయ సంవత్సరంలో ఖమ్మం జిల్లాకు ప్రథమ ర్యాంకు

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 71.15 శాతం ఉత్తీర్ణత సాధించి మూడవ స్థానం, ద్వితీయ సంవత్సరంలో 77.69 శాతం ఉత్తీర్ణత సాధించి ఖమ్మంజిల్లా ఐదవ స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 15,584 మంది విద్యార్థులకు గాను 11,088 మంది విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 14,876 మంది విద్యార్థులకు గాను 11,557 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వృత్తి విద్య కోర్సులలో ప్రథమ సంవత్సరంలో 2253 మంది విద్యార్థులకు 1388 మంది ఉత్తీర్ణులై 61.61 శాతం సాధించి రాష్ట్రంలో

మిగతా 2లో..

# గ్రామాల్లో ఇందిరమ్మ సందడి



-పేదలకు న్యాయం జరిగేనా...?
-ఇందిరమ్మ కమిటీలదే తుది నిర్ణయమట

ప్రజాపక్షం/ఖమ్మం : గ్రామాల్లో ఇందిరమ్మ సందడి మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న విషయం విధితమే. గడిచిన నాలుగు రోజులుగా అధికార యంత్రాంగం లబ్ధిదారుల ఎంపికలో తలమునకలవుతున్నారు. ఇప్పటికే గ్రామాల వారీగా అధికార యంత్రాంగం లబ్ధిదారుల జాబితాను తయారు చేసింది. ఒకటి, రెండు, మూడు దశల్లో లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించేందుకు నిర్ణయించారు. మొదటి దశలో (ఎల్1) పూరింట్లో నివసిస్తూ స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే వారికి అవకాశం కల్పిస్తున్నారు. ఇల్లు ఉండి స్థలం లేని వారిని (ఎల్2)లో, స్థలం, ఇల్లు లేని వారిని (ఎల్3) జాబితాలో చేర్చారు. అన్ని గ్రామాల్లో తొలి జాబితాలో ఎల్1లో ఉన్న లబ్ధిదారులకు మాత్రమే ఇండ్లను కేటాయించాల్సి

మిగతా 2లో..

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



ప్రజాపక్షం/ఖమ్మం : మండల పరిధిలోని మేడేపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. తేమ శాతం పేరుతో కాటాలు వేయడం లేదని, కాటాలు వేసిన ఐదు కేజీల తరుగుకు అంగీకరించకపోతే ధాన్యం లోడు ఎత్తడం లేదని 16:38 రకం ధాన్యంను మిల్లర్లు తీసుకోవడం లేదని కలెక్టర్ కు వివరించారు. దీంతో కలెక్టర్ సిబ్బంది ని ప్రశ్నించగా మిల్లర్లు ఐదు కేజీల తరుగు అయితేనే ధాన్యం తీసుకుంటామని చెపుతున్నారని లేకపోతే ధాన్యం

మిగతా 2లో..

# సాగునీటి చెరువుల్లో యథేచ్ఛగా తవ్వకాలు..!



-అనుమతులు ఒకలా.. తవ్వకాలు మరోలా...
-లోతట్టు పంట భూములు మెరక కోసం రైతుల పేర్లతో దరఖాస్తు
-భారీ మిషన్లు, టిప్పర్లతో చెరువుల్లో ఇష్టారాజ్యంగా తవ్వకాలు
-రియల్ ఎస్టేట్ వెంచర్లు, ఖాళీ స్థలాలు, తదితరాలకు తరలింపు
-రూ.3 నుండి 4 వేలకు అమ్మకాలు
-కళ్లుమూసుకున్న నియంత్రణ శాఖల అధికారులు

ప్రజాపక్షం/సత్తుపల్లి: మండలంలోని సాగునీటి చెరువుల్లో మట్టి అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. జలవనరుల శాఖకు చెందిన చెరువుల్లో మట్టి తవ్వకాలకు అనుమతులు తీసుకుంటున్న వ్యాపారులు అనుమతులకు మించి గుంతలు పెట్టి గ్రావెల్ ను తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. లోతట్టు పంట భూములను ఎత్తు చేయడానికి అంటూ ఇరిగేషన్ అధికారుల నుంచి మొక్కుబడిగా

మిగతా 2లో..

# సాగునీటి చెరువుల్లో యథేచ్ఛగా తవ్వకాలు..!





(మొదటిపేజీ తరువాయి)

అనుమతులు తీసుకుంటున్న ఈ అక్రమ వ్యాపారులు అధిక ధరలకు మండల పరిధిలోని ఖాళీ స్థలాలకు, వెంచర్ల, నిర్మాణంలో ఉన్న గృహాలు తదితరాలకు మట్టిని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. 200 లాంటి భారీ మిషన్లను ఉపయోగించటంతో చెరువులలో భారీ గుంతలు సుమారు 12 నుండి 13 అడుగుల లోతున తవ్వి, టిప్పర్ల సాయంతో బయటకు తరలిస్తున్నారు.అక్రమ తవ్వకాలపై ఫిర్యాదులు చేసినా అధికారులకు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సత్తుపల్లి మండల కేంద్రంలోని రేజర్ల, సధాశివునిపాలెం, రామానగరం, సిద్దారం, తుమ్మూరు తదితర చెరువులలో గత 5 రోజుల నుండి రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ మట్టి తోలకాలు సాగుతున్నాయి. ఒక్క పూటకు సుమారు 30 నుండి 40 ట్రిప్పుల మట్టి తోలకాలు జరిగితే అందులో రైతుల అవసరాలకు 10 నుండి 20 ట్రిప్పుల మాత్రమే అందించి మిగిలిన మట్టిని అక్రమంగా బయటకు అమ్ముకుంటున్నారని రైతులు బహిరంగంగానే చెప్తుండటం విశేషం. సత్తుపల్లి మండలంలో విచ్చలవిడిగా వెంచర్లు వెలుస్తుండటంతో మట్టి అక్రమ రవాణాదారులకు వరంగా మారింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యవసాయ భూములను కొనుగోలు చేసి ఇళ్ల స్థలాల లేఅవుట్లు వేస్తుండటం, జాతీయ రహదారి పక్కనున్న మండలాల్లో ఇటువంటివి అధికంగా వెలుస్తుండటంతో, లే అవుట్లలో రోడ్ల నిర్మాణం, ఖాళీ స్థలాలను ఎత్తు చేయడానికి గ్రావెల్, మట్టి పెద్ద మొత్తంలో అవసరం అవుతుంది. ఈ నేపథ్యంలో వారి అవసరాలను అందిపుచ్చుకుంటుంది మట్టి మాఫియా. వారికి అవసరమైన మట్టి, గ్రావెల్ తవ్వకాలు జరపాలంటే రెవెన్యూ, మైనింగ్, స్థానిక పంచాయతీ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి. సీనరేజ్ కింద నిర్ణీత మొత్తాన్ని మైనింగ్ శాఖకు చెల్లించాలి, ఇదంతా అయ్యే పని కాకపోవటంతో, మట్టి మాఫియా కన్ను సాగునీటి చెరువులపై పడింది. లోతట్టుగా వున్న పంట పొలాలను ఎత్తు చేయడానికి చెరువుల్లో నుంచి మట్టి తవ్వుకుంటామని, అనుమతులు ఇవ్వాలని రైతుల పేర్లతో ఇరిగేషన్ అధికారులకు దరఖాస్తు చేపించి, కథంతా వేరే విధంగా నడిపిస్తూ శరవేగంగా అనుమతులు తెచ్చుకుంటున్నారు. వాస్తవంగా సాగునీటి చెరువుల్లో మట్టి తవ్వాలంటే జలవనరుల శాఖతోపాటు రెవెన్యూ, మైనింగ్, స్థానిక పంచాయతీ నుంచి అనుమతి తీసుకోవాలి. చెరువుల్లో నుంచి తీసుకెళ్లే మట్టిని కేవలం పంట పొలాలకు మాత్రమే వినియోగించాలి. కానీ అక్రమార్కులు ఎక్స్‌కవేటర్లతో చెరువుల్లో మట్టి తవ్వి, చుట్టు పక్కల గ్రామాల్లోని రియల్ ఎస్టేట్ వెంచర్లకు, ఇటుక బట్టీలకు, ఇతర అవసరాలకు తరలిస్తున్నారు. దూరాన్ని బట్టి ట్రాక్టర్ లోడు అయితే రూ.1,000 నుంచి రూ.3 వేలు, టిప్పర్ లారీ అయితే రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఒకవేళ అధికారులు పట్టుకుంటే తప్పించుకోవటానికి శత విధాల ప్రయత్నాలు సాగిస్తున్నారు. దినపత్రికలలో మట్టి అక్రమ రవాణాపై వరుస కథనాలు వస్తున్న అక్రమార్కులు జంకూ, బొంకూ లేకుండా తోలకాలు సాగిస్తున్నారు. గత పది రోజుల నుండి అక్రమ మట్టి రవాణాపై కథనాలు వస్తున్నా ఏ శాఖ అధికారి కూడా అటువైపు కన్నెత్తి చూడటం లేదు. పరిస్థితి ఇదే మాదిరి ఉంటే సత్తుపల్లి మండలంలో ప్రకృతి కనుమరుగయ్యే అవకాశం ఉందని ప్రకృతి ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు అనుమతులకు మించి అక్రమ తోలకాలు చేస్తున్న మాఫియా ఆటలు కట్టించాలని ప్రజలు, ప్రజా సంఘ నాయకులు, ప్రకృతి ప్రేమికులు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

(మొదటిపేజీ తరువాయి)

నాల్గవ స్థానం, ద్వితీయ సంవత్సరం వృత్తి విద్యా కోర్సులో 2043 మంది విద్యార్థులకు 1439 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 70.44 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు డిఐఈవో కె. రవిబాబు తెలిపారు. గతేడాది కంటే ఈ ఏడాది అధిక ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 7,851 మంది బాలురకు 5,065 మంది ఉత్తీర్ణులై 64.51 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో బాలికలు 7,733 మందికి 6023 మంది ఉత్తీర్ణత సాధించగా 77.89 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సరం బాలురు 7,346 మంది పరీక్షకు హాజరు కాగా 5297 మంది ఉత్తీర్ణులై 72.11 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికల విభాగంలో 7530 మందికి 6260 మంది ఉత్తీర్ణులై 83.13 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేటు పాఠశాలలు రాష్ట్ర స్థాయి మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఖమ్మం ఎస్ఆర్ కళాశాలకు చెందిన ఇందూరి రష్మిత 1000 మార్కులకు గాను 996 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. శ్రీచైతన్య ఖమ్మం జూనియర్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు కె. మణికీర్తి, ఎస్. సాకేత్, కె. సాయిరూప తేజస్విని 994 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించారు. బైసిపి సీనియర్ విభాగంలో కృష్ణవేణి కళాశాలకు చెందిన బి. జ్యోత్స్న 1000 మార్కులకు 994 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. జూనియర్ ఎంపిసి విభాగంలో శ్రీచైతన్య ఖమ్మం కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. వెలాసిటి కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో 468 మార్కులతో బి. శృతి ప్రథమ స్థానంలో నిలిచారు. ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి 985 మార్కులు సాధించారు.

# గ్రామాల్లో ఇందిరమ్మ సందడి

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుంది. వివిధ దశల్లో ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయలు మొత్తంగా చెల్లించ నున్నారు. ప్రతి గ్రామంలోనూ ఐదుగురు సభ్యులతో ఇందిరమ్మ గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలలో దాదాపుగా కాంగ్రెస్ వారు ఉండడంతో రాజకీయ పక్షపాతానికి ఆస్కారం లభిస్తుందేమోనన్న ఆందోళన పేదల్లో కనిపిస్తుంది. ప్రతి నియోజక వర్గానికి 3,500 ఇండ్లు కేటాయించగా ఆ నియోజక వర్గ పరిధిలోని మండలాల నుంచి జనాభా ప్రతిపాదికన గ్రామాలకు ఇండ్ల సంఖ్యను కేటాయించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి గ్రామాల్లో కాంగ్రెస్ నేతల వర్గ పోరు నడుమ వర్గాలను సంతృప్తిపరిచేందుకు ఇండ్లను కేటాయిస్తున్నట్లు తెలుస్తుంది. వర్గ నేతలు తమ వర్గాలకు చెందిన వారికే ఇండ్లు కేటాయించుకుంటే మిగిలిన నిజమైన లబ్దిదారుల సంగతేమిటన్న ప్రశ్న తలెత్తుతుంది. అధికారులు ఎంపిక చేసినట్లుగా ఎల్1లో ఉన్న లబ్దిదారులకు అవకాశం కల్పించక పోతే గ్రామాల్లో రాజకీయ ఘర్షణలకు అవకాశం లభిస్తుంది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)



బస్తాలు అన్ లోడ్ చేయడం లేదని 16:38 రకం ధాన్యం ను మిల్లర్లు దొడ్డు బియ్యం అంటున్నారని కలెక్టర్ కు వివరించారు. దీంతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తక్షణమే సివిల్ సప్లై అధికారులు, మిల్లర్లు తో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తహశీల్దార్ సునీతా ఎలిజబెత్, ఏఓ వేణు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, మాజీ ఎంపిపి సామినేని హరిప్రసాద్, మాజీ జడ్పీటిసి బుల్లెట్ బాబు, పసుపులేటి దేవేందర్, సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వర రావు, మాజీ సర్పంచ్ సామినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ గమనాన్ని మార్చిన మహోనీయుడు లెనిన్ : బాగం

**ప్రజాపక్షం/ఖమ్మం :** సిద్ధాంతం, ఆచరణ, పోరాటంతో ప్రపంచ గమనాన్ని మార్చిన మహోనీయుడు విఐ లెనిన్ అని ఆయన మార్గం నేటికి ఆదర్శనీయమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. మార్క్స్ భావజాలంలోని విప్లవ సారాంశాన్ని సిద్ధాంతంగా కార్యచరణ రూపంలోకి తీసుకు వచ్చిన మహా మేధావి లెనిన్ అన్నారు. విఐ లెనిన్ 155వ జయంతి సందర్భంగా స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో మంగళవారం లెనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ లెనిన్ కార్మిక, ఉత్పాదిక వర్గాలను సైద్ధాంతికంగా, రాజకీయంగా చైతన్యం చేసి సాయుధులను చేశారన్నారు. అక్టోబర్ విప్లవం విజయవంతం తర్వాత కేవలం రష్యాకు పరిమితం కాకుండా ప్రపంచ సోషలిస్టు పునర్నిర్మాణం, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ నిర్మాణంపై దృష్టి సారించారని హేమంతరావు తెలిపారు. మారిన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో లెనిన్ మార్గం, ఆచరణ మరోమారు ఎజెండాపైకి వచ్చిందన్నారు. ఆర్థిక అంతరాలు పెరిగి సంపద అతి కొద్ది మంది చేతుల్లో పోగుపడుతున్న సమయంలో ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత వామపక్ష లౌకిక శక్తులపై ఉందన్నారు. సమాజాన్ని చీల్చే దిశగా మతోన్మాదం పెచ్చరిల్లుతుందని ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో ప్రజల పక్షాన పోరాడటమే లెనిన్‌కు ఇచ్చే సరైన నివాళి అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె. శ్రీనివాస్, యానాలి సాంబశివరెడ్డి, ఎస్‌కె సైదా, చావా వెంకట్రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలోని మొండికంటలోని ప్రగతి పాఠశాల నందు మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రగతి స్కూల్ పాఠశాలల చైర్మన్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం ముగింపు సమయంలో విద్యార్థుల హాజరు, ఉత్తీర్ణత శాతం పట్ల అభినందిస్తూ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని పిల్లలు చదువుల పట్ల శ్రద్ధ, నిబంధన కలిగి ఉండాలని భవిష్యత్తులో ఉన్న స్థాయికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమం అనంతరం పిల్లలకు గ్రాడ్యుయేషన్ పట్టాలు ఇచ్చి వారిని సత్కరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా లెనిన్ జయంతి

**ప్రజాపక్షం/అశ్వాపురం:**




అశ్వాపురం సిపిఐ కార్యాలయం నందు రష్యా విప్లవ కారుడు లెనిన్ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి సిపిఐ మండల కార్యదర్శి అంతనేని సురేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదటి ప్రపంచ యుద్ధం జరుగుతూ ఉండగా సామ్రాజ్య వాదాన్ని పెట్టుబడిదీరి విధానపు అత్యున్నత దశగా, పతన దశగా, ఒక మట్టి కాళ్ళ మహా రాక్షసిగా లెనిన్ విశ్లేషించారని, మొదటి ప్రపంచ యుద్దానికి వ్యతిరేకంగా రష్యా ప్రజలను నిలిపి, 1917 అక్టోబర్ విప్లవంతో జారు చక్రవర్తుల నిరంకుశ పాలనను ఓడించి సామ్రాజ్యవాదాన్ని సంపూర్ణంగా కూలద్రోసే పోరాట బావుటాను యావత్తు ప్రపంచం ముందు లెనిన్ ఆవిష్కరించాలని తెలిపారు. సామ్రాజ్యవాదులు ఆర్థిక రాజకీయ దోపిడి అణిచివేతలకు పాల్పడినప్పుడు అత్యంత సహజంగా భారత జాతీయ నాయకులు సోవియట్ విప్లవం వైపు దాని ఆదర్శాల వైపు చూశారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈసపల్లి పవన్‌సాయి, ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గం కార్యదర్శి అక్కనపల్లి నాగేంద్రబాబు, సిపిఐ మండల నాయకులు నారాయణ, రామ్మూర్తి, రఘు, రాము, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

**ప్రజాపక్షం/మణుగూరుః** యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసిన లబ్దిదారుల ఎంపిక ప్రక్రియపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ తేళ్లూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో కార్యాలయ సిబ్బంది, బ్యాంక్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత, న్యాయబద్ధత పాటించాల్సిన అవసరాన్ని అధికారులు స్పష్టంగా వివరించారు. అర్హులైన ప్రతి అభ్యర్థికి సముచిత న్యాయం చేయడమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలంలోని వివిధ బ్యాంక్‌ల నుండి వచ్చిన బ్యాంక్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, మండల పంచాయతీ అధికారి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/చింతకాని :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందినలబ్దిదారులకు రూ.5,65,000/ విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు.తమకు చెక్కులు మంజూరీకి కృషిచేసిన ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జాతియ సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, సీపీఐ నాయకులు కొల్లి గోవిందరావు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్, నాయకులు కొల్లి సీతయ్య, కొల్లి రవి, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్, ఆత్మకమిటీ డైరక్టర్లు కొప్పుల గోవిందరావు , నాయకులు కన్నెబోయిన గోపీ బందెల నాగార్జున. పెంట్యాల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# మతతత్వ ఎజెండా దేశానికి ప్రమాదం



**-లెనిన్ జయంతి కార్యక్రమంలో పోతినేని**

**ప్రజాపక్షం/ఖమ్మం :** మతతత్వ ఎజెండా భారత దేశానికి ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు తెలిపారు. మంగళవారం సుందరయ్య భవన్‌లో లెనిన్ 155వ జయంతిని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి సుదర్శన్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై. విక్రం అధ్యక్షతన జరిగిన సభలో సుదర్శన్‌రావు మాట్లాడుతూ ప్రపంచంలో ఒక మనిషిని మరోక మనిషి, ఒక జాతిని మరో జాతి దోపిడీ చేయనటువంటి ఒక వ్యవస్థను రూపొందించిన మహోనీయుడు లెనిన్ అన్నారు. మార్క్స్ ఎంగిల్స్ రూపొందించిన ప్రణాళికను, ఆర్థికతత్వ శాస్త్రాన్ని ఆచరణలో చూపిన మహోనీయుడు లెనిన్ అన్నారు. భారతదేశంలో పెరుగుతున్న మతతత్వ ప్రమాదాన్ని గ్రహించి లౌకికశక్తులు ఐక్యతగా ముందుకు సాగాలన్నారు. ఒకపక్క ఆదివాసీలపై మారణకాండ, మరోపక్క మత ఉన్మాదంతో బిజెపి దేశాన్ని విచ్చిన్నం చేసే దిశగా ప్రయత్నిస్తుందని సుదర్శన్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు బొంతు రాంబాబు, మనోహర్, పారుపల్లి ఝూన్సీ, బండారు రమేష్, తిరుపతిరావు, సుబ్బారావు, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మం రూరల్ మంలం పొన్నేకల్లు పంచాయతీపరిధిలో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఆసుపత్రి సౌజన్యంతో రక్తదాన శిబిరంను మంగళవారం నిర్వహించారు. శ్రీ చైతన్సోత్సవ 2025లో భాగంగా ఏర్పాటు చేశారు. ఇందులో 104 మంది విద్యార్థులు, విద్యార్థినిలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడారు..ప్రాణపాయ స్థితిలో ఉన్నవారినే కాపాడేందుకు ఏర్పాటు చేసిన రక్తదానంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు చూపించిన బాధ్యత తమకు మరింత బాధ్యతను తెలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఓ కళావతి, డిఐఓ చందు నాయక్, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయిగీతిక, డైరెక్టర్ శ్రీవిద్య, ప్రిన్సిపల్ డాక్టర మురళికృష్ణ, పాతాళజీ ప్రొఫెసర్ జోష్నా, డీన్ డాక్టర్ సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్, ఏఓ వైశాలి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోర్టినేటర్ శ్రీకుమార్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ హరిప్రసాద్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రహీం తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ స్ఫూర్తితో పోరాడుదాం

**-సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్**



**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రపంచ గమనాన్ని మార్చిన విఐ లెనిన్ స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ (ఎంఎల్)మాస్‌లైన్ నాయకులు సివై పుల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో లెనిన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ లెనిన్ అధ్యయనశీలిగా, ఉద్యమ నిర్మాతగా, విప్లవ కారునిగా తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించి శ్రామిక రాజ్యాన్ని నెలకొల్పారన్నారు. మార్క్స్ ఎంగిల్స్ సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన మేధావి లెనిన్ అని పుల్లయ్య తెలిపారు. లెనిన్ చూపిన బాటలో పెట్టుబడిదారి సమాజానికి వ్యతిరేకంగా కార్పొరేట్ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, జిల్లా నాయకులు అర్జున్‌రావు, ఎ. వెంకన్న, ఎ. శ్రీనివాస్, డి. శ్రీనివాసరావు, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి



**ప్రజాపక్షం/ఏన్కూరు :** విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అన్నారు. మండల పరిదిలోని తూతక్క లింగన్నపేట పాఠశాలలో 4వ తరగతి విద్యార్థులు 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షల్లో 11 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో ఫస్ట్ ర్యాంకు సాధించిన వడ్డే గుణ వర్షితను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మంగళవారం విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతు కష్టపడి చదివి ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు సాధించి పాఠశాలకు, తల్లితండ్రులు, గురువులకు మంచి పేరుతీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిలాల్, రమణమ్మ పాల్గొన్నారు.

# చదువుతోనే బంగారు భవిష్యత్ : మట్టా



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని పాత సెంటర్ లో గల యూపిఎస్ స్కూల్ నందు వార్షిక దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు.ఈ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ యూపిఎస్ అభివృద్ధికి నిధులు కేటాయించామని, ఆ నిధులు ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు ఉపయోగకరమైన పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. చిన్నారులు మంచిగా చదుకోవాలని, రేపటి మీ బంగారు భవిష్యత్ ఈనాటి చదువుతోనే ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుళ్ళ నర్సింహారావు, కమల్ పాషా, పింగుల సామేల్, ఐ.శ్రీను, షరీఫ్, రామారావు, మండల విద్యాశాఖాధికారి నక్కా రాజేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో కేజీబీవి విద్యార్థుల ప్రభంజనం



**ప్రజాపక్షం/చింతకాని :** ప్రైవేట్ విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండా ఇంటర్ పరిక్షా ఫలితాల్లో లచ్చగూడెం కేజీబీవి విద్యార్థిణులు విజయ దుంధుబి మ్రోగించారు. ఇంటర్ ద్వితయ సంవత్సం ఎంపీసీ విభాగంలో కె హర్షశ్రీ 982 మార్కులు సాధించింది.కె కిరణ్మయి 975, బైపీసీ విభాగంలో ఎం హేమలత 963, పి అనుష్క 950 మార్కులు సాధించగా ప్రధమ సంవత్సరంలో ఆర్ నాగకోటేశ్వరి 462 మార్కులు, ఎం సాయి భాను 460 బైపీసీ విభాగంలో బి హారిక 437, సీహెచ్ కావేరీ 417 మార్కులు సాధించారు. ద్వితియ సంవత్సరం ఎంపీసీ విభాగంలో నూరు శాతం ఉత్తీర్ణత, బైపీసీ విభాగంలో 98 శాతం, ప్రధమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 95 శాతం, బైపీసీ విభాగంలో 91 శాతం ఉత్తీర్ణత సాధించారు.నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ లో 64 మంది విద్యార్థులకు 41 మంది, జూనియర్ ఇంటర్ విభాగంలో 46 మందికి 21 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విభాగంలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులును పలువురు అభినంధించారు.

# ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి వారసుడు లెనిన్



**ప్రజాపక్షం/కొణిజర్ల :** రష్యావిప్లవ రథసారథి విఐ లెనిన్ ఒక్క రాష్యా కమ్యూనిస్టు పార్టీకే కాకుండా ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి వారసుడని సిపిఐఎంఎల్ (న్యూడెమొక్రసీ) వైరా సబ్ డివిజన్ నాయకులు షేక్ ఖాసిం అన్నారు. విఐలెనిన్ 145 జయంతి ఉత్సవాలతోపాటు సిపిఐఎంఎల్ (న్యూడెమొక్రసీ) ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా మండల కేంద్రం కొణిజర్లలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు లెనిన్ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి ఎంతో సహకరించాడని కొనియాడారు. భూపోరాటాలే ఎజెండా పనిచేయాలని శ్రీకాకుళలంలో గిరిజన సాయుధ రైతాంగ పోరాటం ద్వారా 1969 ఏప్రిల్ 22 న పార్టీ ఏర్పడటం శుభపరిణామం అని అన్నారు. లక్షలాది ఎకరాలు గిరిజన, గిరిజనేతరులు పంచిపెట్టిన ఘనత సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీకే దక్కిందన్నారు. ఆమరవీరు ఆశయాల సాధనకోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గుగులోత్ బాబు, బాణోత్ కిషన్, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు పఠాన్‌ఖాసింఖాన్, ఆంగోత్ భాషా, చల్లా ఉపేందర్, భూక్యా శంకర్, కుమ్మరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్‌లో మత్కేపల్లి వాసికి 231వ ర్యాంకు



**ప్రజాపక్షం/చింతకాని :** ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి నామవరం గ్రామానికి చెందిన నర్సింశెట్టి చరణ్ తేజ సివిల్స్‌లో 231వర్యాంకు సాధించాడు.దేశ వ్యాప్తంగా జరిగిన పరిక్షలో లక్షలాది మంది విద్యార్థులు పరిక్ష కు హాజరవగా గ్రామీణ స్థాయి వ్యక్తి చరణ్ తేజ 231వ ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. చరణ్ తేజను మండల ప్రజాప్రతినిధులు అభినంధించారు.

# అన్యాయం చేశారు.. న్యాయం చేయండి

**- విలేకరుల సమావేశంలో భూ బాధితులు**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** తప్పుడు పద్ధతిలో జరిగిన తమ తల్లి ఆస్తి బదలాయింపులో న్యాయం చేయాలని కుమార్తెలు కొల్లి లక్ష్మి కుమారి, చావ జగన్మోహిని, నల్లపునేని మాధవి కోరారు. మంగళవారం ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని మద్దులపల్లి గ్రామంలో గల భూ బాధితులు వారి నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మద్దులపల్లి రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 145/ఆ/2,145/ఆ/3లో పాస్‌బుక్కు నెంబర్ టి26060160031, ఖాతా నెంబర్ 133లో 5.02 ఎకరాల భూమి తమ తల్లి పెందుర్తి కృష్ణవేణి పేరుపై 10సంవత్సరాల నుంచి ఉంటుందన్నారు. ఆ భూమిని తాజాగా మృతి చెందిన మా తమ్ముడి కుమారుడు పెందుర్తి భువన్‌తేజ్ ఆయన తండ్రి పేరుపై లేని భూమిని తప్పుడు పద్ధతిలో తమ తల్లి పేరుపై నుంచి పాస్‌బుక్కు చేపించుకున్నట్లు తెలిపారు. ఆ భూమిని వెనువెంటనే రోజుల వ్యవధిలోనే ఇతరులకు విక్రయించినట్లు పేర్కొన్నారు. దీనిని ఓ భూ మాఫియా కనుసన్నల్లో జరిగినట్లు ఆరోపించారు. ఈ విషయంపై రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా..వారు పరిశీలన చేసి తప్పుదోవ పట్టించి చేపించుకున్నట్లు గుర్తించారన్నారు. ఈ ఘటనపై రెవిన్యూ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భువన్‌తేజ్‌పై కేసు నమోదు చేశారన్నారు. వివాహం కానీ ఇద్దరు చెల్లెల్లు ఉన్నారని, వారికి, మాకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. సిపిఐ నాయకులు ఉన్నం రంగారావు మాట్లాడుతూ...వారి తల్లి ఆస్తిపై కుమార్తెలు చేస్తున్న పోరాటం న్యాయమైందన్నారు. అధికారులను ఏమార్చి చేపించిన తప్పిదంపై పూర్తి స్థాయిలో విచారణ చేసి న్యాయం చేయాలని సిపిఐ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు షేక్ జానీమియా, కొప్పుల మంగయ్య పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/వైరా:** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో వైరాలోని తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ కనబరిచారు. వెయిట్ కళాశాలకు ధీటుగా తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇంటర్ బైపిసిలో 26మంది పరీక్ష వ్రాయగా 25మంది పాస్ అయ్యారు. బి.మానస 991/1000, బి.గౌతమి 983/1000, సెకండ్ ఇయర్ ఎంపిసిలో 36మందికి 35మంది ఉత్తీర్ణత సాధించారు. ఎస్.భవిత 989/1000, ఏ.స్వాతి 983/1000 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రధమ సంవత్సరం బైపిసిలో 32 మంది పరీక్షా వ్రాయగా 31 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎం.స్రవతి 437/440, ఈ.స్వామి 436/440, ప్రధమ సంవత్సరం ఎంపిసిలో 37మంది పరీక్ష వ్రాయగా 36మంది ఉత్తీర్ణత సాధించారు. సంజన 466/470, కరిష్మా 465/470 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ రమా మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ప్రతిభ కనబరిచారని పాఠశాలలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో స్టెమ్‌స్పార్క్ ప్రభంజనం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇంటర్ ఫలితాల్లో స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణి లు తెలిపారు. జూనియర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను ఎ. హర్షిత 467, సిహెచ్ హిమజ, పి. నాగసాయి అనిరుద్ వర్మ 466 మార్కులు, జి. గాయత్రి, ఎన్‌సిహెచ్ సుషాంక్, వై. శ్రీరామ్ 465, బి. బ్రాహ్మణి 464 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. 75 మంది విద్యార్థులకు గాను 450కు పైగా మార్కులు 30 మంది విద్యార్థులు, 425కు పైగా మార్కులు 47 మంది, 400లకు పైగా మార్కులు 57 మంది విద్యార్థులు సాధించినట్లు వారు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఐఐటి, ఎన్‌ఐటి, ఎంసెట్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి స్టెమ్‌స్పార్క్ కళాశాల ప్రణాళికాబద్ధంగా విద్యా బోధన అందిస్తుందని డైరెక్టర్లు తెలిపారు.

## ఇంటర్‌లో ఆర్‌జెసి కళాశాల ఉత్తమ ఫలితాలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని ఆర్‌జెసి కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటారు. మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో బైపిసి ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎస్. భానుమతి 440 మార్కులకు 429 మార్కులు సాధించింది. బైపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో కె. రాకేష్ 1000 మార్కులకు గాను 968 మార్కులు సాధించారు. సిఈసి ద్వితీయ సంవత్సరం విభాగంలో పి. కార్తీక్ 1000 మార్కులకు 938 మార్కులు సాధించారు. ఎంపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎం. సతీష్‌కుమార్ 1000 మార్కులకు గాను 943 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ, ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మిపతి, ఇంచార్జ్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కెజిబివి ప్రభంజనం



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో రఘునాథపాలెం కెజిబివి ప్రభంజనం సృష్టించినట్లు స్పెషల్ ఆఫీసర్ లత తెలిపారు. మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో కెజిబివి రఘునాథపాలెంకు చెందిన జే. అను 1000 మార్కులకు గాను 980, శ్రీజ 975, సాహితి 974, శ్రీత 973 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. 90 శాతానికి పైగా మార్కులు 15 మంది విద్యార్థులు సాధించినట్లు ఆమె తెలిపారు. 95 శాతం మంది విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను ఆమె అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో వెలాసిటీ ప్రభంజనం




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో వెలాసిటీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారు. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానంలో నిలిచారు. బి. శృతి, ఎ. రూప 466, పి. ఉభయ్‌కృష్ణ 464, ఎ. సింధు, ఎస్‌కె పాషా 463 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో వి. చాందిని 440కి 434 మార్కులు సాధించారు. సిఈసి గ్రూప్ నందు 500 మార్కులకు గాను ఆర్. శిరీష 475 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో బి. శ్రావణి 1000 మార్కులకు గాను 991, ఎండి సానియాఫిర్‌దోస్ 990, ఎస్‌కె ఖాసీంబీ, టి. సంతోష్ 987, ఎస్. మణికంఠ 980 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో జి. కృష్ణసాయి కీర్తి 991, డి. జ్యోత్స్న 978 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ అండ్ ప్రిన్సిపాల్ శెట్టి లక్ష్మణ్ రావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం. రవి, అకాడమిక్ డీన్ ఎండి యాకూబ్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో న్యూవిజన్ విజయ దుందుభి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల మరోసారి విజయ దుందుభిని మ్రోగించింది. మంగళవారం ప్రకటించిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో టాప్ మార్కులు సాధించింది. జూనియర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు కె. నేహాశ్రీ 468 మార్కులు, ఎస్. సిరి సంజన, జయదీప్ కుమార్, సిహెచ్ ఆదిత్య శ్రీవత్సవ, కె.రూపిత, జి.రిషిక్ తేజ్, బి. శ్రీకరణ్, ఎండి అస్లామ్‌హంజా, టి. మన్విత తేజ్, ఆర్. సిరిచందన, ఎం. గీతికశ్రీ 467 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపిసి విభాగంలో 440 మార్కులకు ఎండి ఇనాస్ 436, టి. గోమతి 435, కె. గుణశేషు, బి. శశాంక్ 434 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను జి. లలనిక చౌదరి, జి. రిషిత, సిహెచ్ నిషితీ, ఈ. వేదసంహిత 993 మార్కులు, సీనియర్ బైపిసి విభాగంలో ఆర్. రూపశ్రీ 993, ఆర్. శీతల్ 992, పి. సంహిత 991 మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయి మొదటి 10 టాప్ మార్కుల్లో జూనియర్ ఎంపిసి విభాగం నుండి 63 మంది, జూనియర్ బైపిసి విభాగం నుండి 16 మంది విద్యార్థులు, సీనియర ఎంపిసి విభాగం నుండి 49 మంది విద్యార్థులు, సీనియర్ బైపిసి విభాగం నుండి 20 మంది విద్యార్థులు ఉన్నట్లు న్యూవిజన్ విద్యా సంస్థల ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్ తెలిపారు. ఐఐటి, మెయిన్స్ అడ్వాన్స్, నీట్ వంటి జాతీయ పోటీ పరీక్షలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఇంటర్ ఫలితాల్లో కూడా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ సిహెచ్ జికె ప్రసాద్, డైరెక్టర్లు సిహెచ్ కార్తీక్, గోపీచంద్, ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు, అధ్యాపక బృందం అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన రెజొనెన్స్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి సత్తా చాటినట్లు కళాశాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కె. శ్రీధర్‌రావు లు తెలిపారు. మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను డి. హారిక, ఇ. తిరుపతమ్మ, వి. తన్మయి, టి. సరిగమ, బివిఎస్ వర్షిత, ఎ. వర్షిణి, ఎం. విష్నేష్ 466 మార్కులు, షేక్ అనీఫా, ఎల్. రాంమోహన్‌రెడ్డి, ఎం. మన్వితశ్రీ, ఎం. భవ్యశ్రీ, ఎన్. వివేక్, బి. చరిష్మా 465 మార్కులు సాధించారు. 465కు పైగా 102 మంది విద్యార్థులు, 400లకు పైగా 406 మంది విద్యార్థులు ఉండటం విశేషం. ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో కె. హారిక 436, జి. నిస్సిడెనీల, కె. అదితి 434, బి. దివ్యశ్రీ 432, సిహెచ్ ధన్యత 430, ఎం. ధరణి 428, షేక్ ఫర్హీన్ 427, కె. శ్రీకళ 425, కె. వర్షిత 422 మార్కులు సాధించారు. 400లకు పైగా మార్కులు 31 మంది సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో బి. నిహారిక, ఎం. ప్రేమ్‌సాయి 992, ఎ. లహరి, రోహిణి 991, చరిష్మా, స్వామి సాయి కీర్తన్ 990 మార్కులు సాధించారు. వీరితో పాటు 950కు పైగా మార్కులు 169 మంది విద్యార్థులు సాధించడం విశేషం. ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో ఎన్. జాహ్నవి 989, ఎ. జాహ్నవి 981, డి. ఉషశ్రీ 980, టి. హాసిని 973, సిహెచ్ మణికంఠ 972 మార్కులు సాధించారు. 950కు పైగా మార్కులు 22 మంది సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కె. శ్రీధర్‌రావు, ప్రిన్సిపాల్స్ వి. సతీష్, భాస్కర్‌రెడ్డి, శాంతి, అధ్యాపకులు అభినందించారు. చక్కటి ప్రణాళికాబద్ధమైన బోధన వల్ల ఇటువంటి ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. పోటీ పరీక్షలతో పాటు ఇంటర్ ఫలితాల్లో కూడా రాష్ట్ర స్థాయిలో అద్భుత ఫలితాలు సాధిస్తూ ఒక విలక్షణమైన విద్యాక్షేత్రంగా రెజొనెన్స్ వెలుగొందుతుందని డైరెక్టర్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు సాధించిన ఎస్‌ఆర్ కళాశాల




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఖమ్మంలోని ఎస్‌ఆర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం సాధించినట్లు కళాశాల విద్యా సంస్థల ఛైర్మన్ వరద రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో ఇందూరి రష్మిత 1000 మార్కులకు గాను 996 మార్కులు సాధించి స్టేట్ మొదటి ర్యాంకు సాధించిందన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు కె. హాసిని, పశాంతిక రమ్య 468, సాత్విక్, తేజస్విని, రోహిణి, టి. తేజస్విని, ఉజ్వల, ప్రసన్నకుమారి, యామిని, వినీషా, అంకిత, సాయితేజ 467 మార్కులు సాధించారు. జూనియర్ బైపిసి విభాగంలో 440 మార్కులకు సాయిలక్ష్మి 435, శ్రావ్య, సుమేరా ముస్కాన్ 434, మేనక, శరణ్య, మేధా 433 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో రష్మిత 996, వెంకటలక్ష్మి తేజస్విని 995, కావ్య 994, శ్రీవర్షిత, అమూల్య, జశ్విత 993 మార్కులు సాధించారు. బైపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో కార్తీక్ 994మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వరదరెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్షలతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి రాష్ట్రంలోనూ, దేశంలోనూ తమ కళాశాల విద్యార్థులు సత్తా చాటుతున్నారన్నారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు, కృషి చేసిన అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సిఈవో సురేందర్‌రెడ్డి, డిజిఎం గోవర్ధన్‌రెడ్డి, జోనల్ ఇంచార్జ్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, డిన్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్స్ అశోక్, శ్రీనివాస్, సుధాకర్, బ్రహ్మం, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో హార్వెస్ట్ విజయ దుందుభి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో హార్వెస్ట్ జూనియర్ కళాశాల విద్యార్థులు అగ్రశ్రేణి ఫలితాలు సాధించి విజయ దుందుభి మ్రోగించినట్లు కళాశాల యజమాన్యం తెలిపింది. మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను ఎ. శ్రీకళ 467, ఎ. యామిని, జి. ప్రణతి, ఎం.సిరిశాన్వి, కె. రుచిత 466, జి. కౌసల్య, జి. పూజిత 465, జి. నమిత్, ఓ. అభిరామ్ చరణ్ 460 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూపులో గణితం 1ఎ లో 19 మంది, 1బి లో 38 మంది, భౌతికశాస్త్రంలో 40 మంది, రసాయన శాస్త్రంలో 16 మంది 100 శాతం మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను సిహెచ్ నిఖిత్, సిహెచ్ నివేదిత, పి. హరిణి 990, పి. వెంకట్ కౌశిక్ 985, సిహెచ్ జీవనతేజశ్రీ, కె. భువన్ 984, ఎన్. జాహ్నవిరెడ్డి 981, ఎ.స్రవిష్ట చౌదరి 980 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. ద్వితీయ సంవత్సరం గణితం 2ఎ లో 30 మంది, 2బి లో 10 మంది 100 శాతం మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతిరెడ్డి లు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి ప్రభంజనం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను కె. హాసిని 994 మార్కులు, ఎ. ప్రియాంబిక, సాయి సంజన, వై. స్ఫూర్తి 993, టి. చందన, ఎస్. సంతోష్రెడ్డి 991 మార్కులు సాధించారు. సీనియర్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను బి. జ్యోత్స్న 994, కె. నవ్యశ్రీ 988 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను ఆర్. భువనకృతి, బి. పవిత్ర 468, ఈ.హర్షిత్, ఎం. వెంకటేశ్వర్లు, ఎం. సాయిసాత్విక, వి. రాజ్యలక్ష్మి, వివిఎస్ లక్ష్మి, కె. భరత్‌కుమార్, డి. భానురమ్య, ఎన్. చందన, వి.గణేష్, సిహెచ్ సౌమ్యశ్రీ, పి. హర్షవర్ధన్ 467 మార్కులు సాధించారు. బైపిసి జూనియర్ విభాగంలో 440 మార్కులకు గాను జి. ప్రహర్ష, ఎన్. కరుణశ్రీ 437, సిహెచ్ ఇందిర, కె. అఖిల్ సాయి, ఎండి అయేషా 436 మార్కులు సాధించారు. ఎంఈసి జూనియర్ విభాగంలో 500 మార్కులకు గాను టి. సహస్రలీల 491, సిఈసి జూనియర్ విభాగంలో 500 మార్కులకు గాను ఎం. వర్ష 583 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. కార్పొరేట్ స్థాయికి దీటుగా ఇంటర్ పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయి అత్యధిక మార్కులు రావడానికి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రుల సమిష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు సాధించామని కళాశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, అకాడమిక్ డీన్ వంశీకృష్ణ, ఏవో నిరంజన్‌కుమార్ తదితరులు అభినందించారు.

## శ్రీచైతన్య ఖమ్మం రాష్ట్రస్థాయి ఫలితాలతో ప్రభంజనం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** శ్రీచైతన్య ఖమ్మం కళాశాల ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ఉత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించింది. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో సీనియర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను ముగ్గురు విద్యార్థులు కె. మణికీర్తి, ఎస్. సాకేత్, కె. సాయిరూప తేజస్విని 994 మార్కులు, ఎ. సాయితేజ, భార్గవి, ఈ. కీర్తి, కె. తేజశ్రీ, ఎస్. వినీల 993 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను ఏడుగురు విద్యార్థులు కె. జ్యోత్స్న, ఎం. నాగహంసిని, పి. మోక్షిత, ఎస్. నాగస్వాతి, జి. భావన, బి. వర్షిత, జీరామెహక్ 468 మార్కులు సాధించారు. సీనియర్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను ఎండి సునైనా, పి. హరణి 992, ఎ. జ్యోత్స్న, ఎం. మనీషా 991, వై. కావ్య 990, కె. సాయిజశ్వంత్, ఎండి సిమ్రా, వి. లివోరా, వి. ప్రియాంక, కె. కీర్తన, కె. హాసిని 988 మార్కులు సాధించారు. జూనియర్ బైపిసి విభాగంలో 440మార్కులకు కె. జ్యోత్స్న 438, జి. దారా హాసిని, బి. శ్వేత, జి. విజయాంజలి, ఎస్. హర్షిత 437 మార్కులు, ఎన్. ఆకాంక్ష, బి. అపూర్వ, జి. జాన్ విశిష్ట, డి. మాన్వి అక్షయ, బి. తేజస్విని, జి. రామ తులసి, వి. ప్రసన్న 436 మార్కులు సాధించారు. జూనియర్ ఎంఈసి విభాగంలో ఎస్. వల్లి వాగ్దేవి 500 మార్కులకు గాను 492 మార్కులు, ఎండి అయేషా 491 మార్కులు, జూనియర్ సిఈసి విభాగంలో 500 మార్కులకు ఎస్‌కె హాసియా ఫిర్‌దోస్ 488, సీనియర్ హెచ్‌ఈసి విభాగంలో ఎండి అజ్రమహీన్ 980 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్‌లో 400లకు పైగా మార్కులు, సీనియర్ ఇంటర్‌లో 900లకు పైగా మార్కులు 94 శాతం మంది సాధించినట్లు ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, అకాడమిక్ డైరెక్టర్ బి. సాయిగీతిక, డిజిఎం సిహెచ్ చేతన్ మాధూర్, ఎగ్జిక్యూటీవ్ డిన్ ఎన్‌ఆర్‌ఎస్‌డి వర్మ, డీన్ జే. కృష్ణ, ఎజిఎంలు సిహెచ్ బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు. మారుతున్న పరీక్షా విధానాలకు అనుగుణంగా బోధన సరళి, విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ వల్ల ఇటువంటి విజయాలను సాధిస్తున్నట్లు ఛైర్మన్, డైరెక్టర్ తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థుల హవా

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** విడుదలైన ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థుల హవా కొనసాగింది. విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి గ్రూప్‌లో 470 మార్కులకు గానూ ఆర్ భువన శృతి468 మార్కులు, బి పవిత్ర468, ఎన్ చందన467, బి అనన్య465, కె పూజస్వి465,ఎండి అలియా నజ్రీన్465, కె ఆర్య465, ఎం పరీష్ చౌదర్465, బి అఖిల్465, ఎం లక్ష్మి సాయి వర్ధన్465 మార్కులు సొంతం చేసుకున్నారు. బిపిసి గ్రూపులో 440 మార్కులకు గానూ బి ప్రశస్థ437, ఎన్ కరుణ శ్రీ 437,ఎండి అయోషా436,ఎండి జునేరా తమీన్435, ఎస్‌కే తౌఫిక్ 434, బి హేమశ్రీ434,రాగిణి పాశ్వాన్433, బి సాయి కీర్తన432,ఎం రూనే 432,బి భవిత431, ఎస్‌కె అలీషా431, జి స్పందన430, టి పూజ430 మార్కులు సాధించారు. అదే విధంగా సీనియర్ ఇంటర్ ఎంపిసి గ్రూప్‌లో 1000 మార్కులకు గానూ కే హాసిని 994, కె ప్రియాంబిక993, సాయి సంజన993, వై స్ఫూర్తి993, బైపిసి గ్రూప్‌లో 1000 మార్కులకు గానూ బి జోత్స్న 994 మార్కులు కైవసం చేసుకున్నారు. ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించడమే కాకుండా ఇటీవల ప్రకటించిన జేసిసి మెయిన్స్ ఫలితాల్లో ఏ శ్రీను జాతీయస్థాయిలో 132వ ర్యాంకును సాధించాడు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక బృందానికి యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

## ఇంటర్ ఫలితాల్లో నలంద విద్యార్థుల ఘనత



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో నలంద కాలేజీకి చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు రాబట్టి ఘనత దక్కించుకున్నారు. జూనియర్ ఎంపిసి విభాగంలో ప్రవళిక 470 మార్కులకు గానూ 467,పవన్ శంకర్ 466, ఉత్కర్ష్ 466,ఇస్లావత్ నాగరాజు 466, ఇ యశశ్విని 465, సాయిమధుమిత 465 సాధించగా 465 మార్కులకుపైగా 28 మంది విద్యార్థులు కైవసం చేసుకున్నారు. బైపిసి విభాగంలో 440 మార్కులు గానూ తన్నీరు మైత్రి 436, బి వినీల 435, వి చైతన లక్ష్మి 464,ఎమ్ సహస్ర 464 మార్కులు సాధించడంతో పాటు 425 మార్కులకు పైగా 9 మంది సాధించారు. ఎంఇసి విభాగంలో 500 మార్కులకు గానూ గ్రంధి రంగాలహరి 487,కొమ్మి సుమన్ 465,భూమిక మక్కడ్ 450 మార్కులు, సిఇసి విభాగంలో భూక్య ఖుషిత 500 మార్కులకు గానూ 485, చల్లా వాసవి 441 మార్కులు సాధించి జిల్లాలో టాప్‌గా నిలిచారు. అదే విధంగా సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గానూ లిక్కి విశ్రుత్ 994, గోదుగ గ్రీష్మ996, ప్రసన్న లక్ష్మి 991,భూక్యాస్నేహ991,షేక్ రూబీనా 990 మార్కులతో రాష్ట్ర టాపర్లుగా నిలిచారు. 980 మార్కులకు పైగా 14 మంది సాధించారు. బైపిసి విభాగంలో టి ఝాన్సీ 1000 మార్కులకు గానూ 993,భావన శ్రీలక్ష్మి 991,ఎం శ్రీ వత్సల991, ఎండి మహినూర్ 987, బి ఉషశ్రీ 987, ఎం జోగేంధర్ 987, ఎస్ భార్గవి 985, మార్కులు సాధించంగా 980కి మార్కులకు పైగా 12 మంది కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కాళాశాల చైర్మన్ ఎమ్‌వి చౌదరి, సిఇఓ ఎం చైతన్య కృష్ణ అభినందించారు. అదే విధంగా ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు కృషి చేసిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్‌లో సాహితికి అసాధారణ ఫలితాలు




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మంలోని సాహితి కళాశాల అసాధారణ ఫలితాలు సాధించింది. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో ఎంపిసి జూనియర్ విభాగంలో 470 మార్కులకు గాను బి. శ్లోక 441, కె. జాగృతి 438 మార్కులు సాధించారు. బైపిసి జూనియర్ విభాగంలో 440 మార్కులకు వై. టీనా 417, ఆర్. నవోత్రి 401 మార్కులు సాధించారు. సిఈసి జూనియర్ విభాగంలో 500 మార్కులకు గాను వి. హరినాథ్, ఎ. వైష్ణవి 404 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను ఎ. సిరివల్లి 968, జి. కీర్తిప్రియ 962 మార్కులు సాధించారు. బైపిసి సీనియర్ విభాగంలో 1000 మార్కులకు గాను బి. తేజస్వి 958, కె. నందిని 950 మార్కులు సాధించారు. సిఈసి సీనియర్ విభాగంలో 1000 మార్కులకు గాను టి. మహర్షి 911, సిహెచ్ డోలిక రమ్యశ్రీ 887 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ కె. నాగేశ్వరరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్, డైరెక్టర్ వెంకన్న, డైరెక్టర్ తిరపతయ్య, అధ్యాపక బృందం, సిబ్బంది అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎల్ఎఫ్ విద్యార్థుల రాష్ట్ర మొదటి ర్యాంకు

**ప్రజాపక్షం/భద్రాచలం :** విడుదలై ఇంటర్ మీడియట్ ఫలితాల్లో స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు రాష్ట్ర ప్రథమ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ఎంపిసి మొదటి సం.కు చెందిన బి భువన శ్రీ సత్యశివరామ్ 470 మార్కులకు గానూ 468 మార్కులు, బైపిసిలో బిట్ల హాసిని 438 మార్కులు సొంతం చేసుకున్నారు. అదే విధంగా అదే విధంగా ద్వితీయ సం. ఫలితాల్లో ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గానూ ఎండి సనతబ్సూమ్993,జి జోత్స్నప్రియ993,కావూరి జాహ్నవి 991, బి మోక్షిత990, బైపిసిలో వి గ్నోరి 992 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మెరిశారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు అభినందిస్తూ ఉత్తమ ఫలితాలు వచ్చేందుకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల్లో చదివే ప్రథమ, ద్వితీయ సం. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రథం సం.లో మొత్తం అన్ని గ్రూపుల కలిపి 8866 మంది పరీక్షలు రాయగా, 6422 మంది పాస్ కావడంతో 72.43 శాతం ఉత్తీర్ణత వచ్చింది. అదే విధంగా ద్వితియ సం.లో అన్ని గ్రూపులు, ఒకేషనల్ కలిపి 9254 మంది పరీక్షలకు హాజరుకాగా 5779 మంది ఉత్తీర్ణులు కావడంతో 62.44 శాతం ఫలితాలు వచ్చారు. చక్కటి ఫలితాలు సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన బిసి గురుకుల విద్యార్థులు

**ప్రజాపక్షం/మధిర రూరల్ :** ఇంటర్ ఫలితాల్లో కృష్ణాపురంలోని జ్యోతిబాపూలే బిసి గురుకుల బోనకల్ కళాశాల విద్యార్థులు సత్తాచాటి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మన్నె సుష్మ తెలిపారు. మొదటి సంవత్సరంలో 470మార్కులకు గాను చరణ్ 468, సాయి 467, త్రివిక్రమ్ 466, వేణు 466 మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 1000మార్కులకు గాను మహేష్ 988, లక్ష్మణ్ 987, విశాల్ 984, రాము 984, వినోద్ 980 మార్కులు సాధించినట్లు తెలిపారు. మార్కులు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో కెజిబివి విద్యార్థుల విజయకేతనం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** శనివారం విడుదలైన ఇంటర్మీడియేట్ ఫలితాల్లో ఎర్రుపాలెం కెజిబివి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగం నందు జె.కళ్యాణిరెడ్డి 930/1000, కొండవీటి శ్రావణి 928/1000, బైపిసి విభాగం నందు వడ్లకుంట ప్రవళిక 916/1000 చల్లా హస్మిత 883/1000 మార్కులు సాధించినట్లు కళాశాల స్పెషల్ ఆఫీసర్ కె.సరిత తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి నందు పి.కావ్య 338/470, బైపిసి నందు పి.మమత 368/440 మార్కులు సాధించనట్లు తెలిపారు. విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు.

# బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు కదలిరండి

**మాజీ ఎంఎల్ఎ బానోత్ మదన్ లాల్**



**ప్రజాపక్షం/కారేపల్లి:** ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ బహిరంగ సభకు కారేపల్లి మండలం నుండి భారీగా కదలి రావాలని బిఆర్ఎస్ నాయకులకు, శ్రేణులకు, ఉద్యమకారులకు వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎంఎల్ఏ బానోత్ మదన్ లాల్ పిలుపునిచ్చారు. కారేపల్లిలో మంగళవారం మదన్ లాల్ క్యాంప్ కార్యాలయంలో ఆయన బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలతో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఈ సభ మన ఇంటి కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ ప్రజల పార్టీ అని అలాంటి పార్టీకి ఆవిర్భావ సభను పండగలా చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి మండలం నుండి 2000 మంది జనాభా హాజరుకావాలని కోరారు. ఈసభని బండి వెనక బండి కట్టి లాగా ఈ సభకు ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిఆ విఫలమైందని, పదవులను కాపాడుకునేందుకే సమయం మొత్తం వృధా చేస్తున్నారని అన్నారు. బహిరంగ సభకు వైరా నియోజకవర్గం నుండి భారీగా ప్రజలు తరలి వెళ్లేందుకు స్థానిక నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. బహిరంగ సభకు వచ్చే కార్యకర్తలు, ప్రజలు, అభిమానులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. పార్టీ ఏర్పడి రెండున్నర దశాబ్దాలు పూర్తయిన సందర్భంగా 25 సంవత్సరాల గులాబి పండుగ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**ప్రజాపక్షం/గుండాల :** మండల పరిదిలోని లింగగూడెం పంచాయితీలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన కార్యక్రమాన్ని పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం నిర్వహించారు. ఇటీవల ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయిన లబ్ధిదారు ఇండ్లకు భూమి పూజకార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ది దారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని , అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇప్పిస్తామని హామి ఇచ్చారు. రాజీవ్‌యువ వికాస పథకం అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూ భారతి పథకంద్వార ఎలాంటి భూ సమస్యలైనా పరిష్కరించుకోవచ్చునని అన్నారు. ధరని పథకం ద్వార అనేకమంది ఇబ్బందులకు గురైయ్యారని అందుకు ఆ పథకాన్ని ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. పైలెట్ ప్రాజెక్టుగా లింగగూడెం పంచాయితీని తీసుకోవడం జరిగిందని , ఈ పంచాయితి అభివృద్ధి ఆదర్శంగా నిలవాలని అదికారులకు సూచించారు. అనంతరం సన్నబియ్యం పథకం అమలుపై లబ్దిదారులని అడిగి తెలుసుకున్నారు, చీమలగూడెం గ్రామంలో లబ్దిదారుడైన కల్తి సారయ్య ఇంట్లో బోజనం చేశారు.ప్రతి పేదవాడికి సన్నబియ్యం ఆసరాగ మారుతుందని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ఇల్లంనుండి శెట్టిపల్లకి ఆర్టిసి బస్సు సౌకర్యకల్పిస్తామని హామి మేరకు ఈ రోజు బస్సు ట్రయల్‌రన్ వేయించారు.కార్యక్రమంలో అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సిఐ రవిందర్, ఎస్సై రాజమౌళి సిబ్బందితో కూడి బందోస్తు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు ఇమానియల్, ఎంపిడివో సత్యనారాయణ, పార్టి నాయకులు ఎస్కె ఖదీర్, బుచ్చయ్య, చాట్లపద్మ, పి ముత్తయ్య, ఎం కిరన్, దార అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం




**ప్రజాపక్షం/మణుగూరు:** ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం, దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించడం సముచితమని సింగరేణి ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు అన్నారు. ధరిత్రి దినోత్సవం సందర్భంగా మంగళవారం సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో కొండాపురం సిఎస్‌పి రైల్వే సైడింగ్ ఆవరణలో సిఎస్‌పి ఇన్‌చార్జ్ డీజీఎం వి.మదన్ నాయక్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ నిర్లక్ష్యం చేయడం ఫలితంగా మానవాళి ఎనలేని మూల్యాన్ని చెల్లించు కుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సందర్భం ఏదైనా ఎండి బలరాం స్ఫూర్తితో సివిల్ డిపార్ట్మెంట్ ప్రోత్సాహంతో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం, స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిర్వహిస్తున్న సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను ఆయన అభినందించారు. అదేవిధంగా పీవీ కాలనీ సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆవరణలో ఉప ముఖ్య వైద్యాధికారిణి మేరీ కుమారి ముఖ్యఅతిథిగా వైద్యులతో కలిసి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సివిల్ సూపర్డెంట్ ఇంజనీర్ పాత్రుడు, సింగరేణి వైద్యులు డాక్టర్ పి. శేషగిరిరావు, డాక్టర్ తాళ్లూరి సురేష్, డాక్టర్ ఇన్నయ్య, సివిల్ సూపర్వైజర్లు నవీన్ కుమార్, వత్సవాయి రవి వర్మ, సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్డి నాసర్ పాషా, కార్యక్రమ సమన్వయకర్త ఏ మంగీలాల్, రైల్వే కాంటాక్ట్ కార్మికులు యు. శివరామకృష్ణ, కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఏ ఉత్తర కుమారి, ఏ ఉమామహేశ్వరి, జి కాంతమ్మ, సిహెచ్ రేణుక, సింగరేణి సెక్యూరిటీ గార్డ్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తిలో ఘనంగా గ్లోబల్ గోల్స్



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ (గ్లోబల్ గోల్స్) దే వేడుకలు కళాశాల ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ప్రెసిడెంట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ చీపు బాలకృష్ణ, ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ హెడ్, కళాశాల ప్రిన్సిపాల్ డా.వూటుకూరి.శేషారత్నకుమారిలు మాట్లాడుతూ ప్రపంచ క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ ఆవిష్కరణ దినోత్సవం అనేది ఐక్యరాజ్యసమితి సారథ్యంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21న జరుపుతారన్నారు. దీనిని గ్లోబల్ గోల్స్ అనికూడా పిలుస్తారన్నారు. ప్రపంచ క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ అనేది విద్యార్థినీ, విద్యార్థుల్లో ఉండే సృజనాత్మకతను కొత్త కొత్త ఆవిష్కరణలను వెలికి తీయాలనే ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా.బండి.పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ గా కళాశాల ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, సియస్ఈ విభాగాధిపతి డా. షేక్.యాకూబ్ అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో బ్రిలియంట్ ప్రభంజనం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఇంటర్ ఫలితాలలో సారపాక బ్రిలియంట్ కాలేజ్ ప్రభంజనం సృష్టించింది. మంగళవారం ప్రకటించిన ఫలితాలలో బ్రిలియంట్ కాలేజ్‌కి చెందిన సిహెచ్ దుర్గ భవాని సెకండియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించింది. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470 మార్కులకు గాను 461 మార్కులతో ఎన్ వెంకట సాయి గణేష్ అగ్రస్థానంలో నిలిచారు. అదే విధంగా 72శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈకార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బిఎన్ఆర్ మాట్లాడుతూ మన సారపాకలో స్టేట్ మార్కులు రావడం గర్వంగా ఉందన్నారు. ఈసందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ అధ్యాపకులు విద్యార్థులనీ అభినందించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ మిఠాయిలు తినిపించారు.

# ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించింది. ఇంటర్ విద్యార్థులు 202425 విద్యా సంవత్సరమునకు అత్యధిక ఉత్తీర్ణతను సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం నందు బైపిసి 100శాతం, ఎంపిసి 92శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో అత్యధిక ఏ గ్రేడ్‌లు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులను కూడా సాధించారు. ద్వితీయ బైపిసి నందు ఎన్ నవ్యశ్రీ 960/1000 సాధించగా, ద్వితీయ ఎంపిసి కే కావ్య 922/1000 సాధించగా, ఎం జ్యోతి కృష్ణకుమారి 922/1000 సాధించింది. అదే విధంగా మొదటి సంవత్సరం బైపిసి జీ నీలిమ 378/440 సాధించగా, మొదటి సంవత్సరం ఎంపిసి సిహెచ్ శ్రావ్య 445/470 సాధించారు. ఈ సంవత్సరానికి టాపర్స్‌గా నిలిచారు. 69 మంది విద్యార్థినలుకు గాను 66 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరం విద్యార్థునులు 75శాతం, ద్వితీయ సంవత్సరం 96శాతం ఉత్తీర్ణతను సాధించారు. కళాశాల ప్రధానోపాధ్యాయురాలు జీ సునీత, అధ్యాపక సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ఇంటర్‌లో సత్తాచాటిన గురుకుల విద్యార్థులు

**ప్రజాపక్షం/గుండాల :** ఇంటర్మీడియట్ 2025లో ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఖమ్మం రీజియన్‌లో అగ్రస్థానంలో నిలిచినగుండాల గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులు. మొదటి,ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో యుఆర్‌జెసిగుండాల గురుకులంలో ద్వితీసంవత్సర విద్యార్డులు 30మందికి గాను 30మంది ఉత్తీర్ణత సాదించారు. అదేవిదంగా ఆర్‌జెసి ద్వితీయ సంవత్సర విద్యార్డులు 76మందికిగాను 75మంది ఉత్తీర్ణత సాదించారు. వారిలో 2ఎంపిసిలో బి సతీష్895మార్కులు, కె ప్రశాంత్ 847 మార్కులు, 2 బైపిసిలో జె భరత్‌కుమార్ 863మార్కులు, బి బోజ్యకుమార్ 837 మార్కులు, 2 సిఇసిలో కె హేమంత్ 797 మార్కులను సాదించారు. మొదటి సంవత్సరంలో ఎంపిసిలో బి సాంబశివరావు, 408 మార్కులు, బైపిసిలో మొక్కటి సుశాంత్ 373 మార్కులు, సిఇఇసిలో లక్ష్మన్ 385 మార్కులు సాదిచడం పట్ల కళాశాల ప్రిన్స్‌పాల్ విప్ప సత్యనారాయణ, వైస్ ప్రిన్స్‌పాల్ ఎ రామచంద్రరావు, అద్యాపక బృందం విద్యార్డులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలు..

గుండాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్డులు ఐపిఇమార్చి 2025లో అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాదించడంపట్ల ప్రిన్స్‌పాల్ మునిగంటి క్రిష్ణయ్య, కళాశాల బోదనేతర సిబ్బంది విద్యార్డులను అబినందించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 85 శాతం, ప్రథమ సంవత్సరంలో 62 శాతం విద్యార్డులు ఉత్తీర్ణతను సాదించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంయెంపిసిలో వెలిశాల హర్ష885మార్కులు సాదించగా , బైపిసిలో సఫియా 917మార్కులు, దివ్యశ్రీ910మార్కులు, హెచ్‌ఇసిలో మధు 951 మార్కులుసాదించారని, ప్రథమసంవత్సరం బైపిసిలో దూలం తనూష421మార్కులు, సుష్మ 390మార్కులు, సిఇసిలో మధు మోహన్438 మార్కులను సాదించినట్లు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన సున్నం మహేష్ ఇంటర్ ఫలితాల్లో 995 మార్కులతో విజయకేతనం ఎగరవేశాడు. టెన్త్ వరకు గవర్నమెంట్ స్కూల్లో చదివి ఇంటర్మీడియట్ ఏన్కూర్ గురుకుల లో చదివాడు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కూడా స్టేట్ లో మొదటి ర్యాంక్ సాధించాడు.

# ఇంటర్‌లో శ్రీవిద్య కృష్ణవేణి ప్రభంజనం

**ప్రజాపక్షం/మణుగూరు:** శ్రీవిద్య కృష్ణవేణి కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ప్రథమ, ద్వితీయ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంక్‌లతో ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కుల గాను 900 పైగా మార్కులు సాధించిన వారు 18 మంది, ప్రథమ సంవత్సరంలో 400 పైగా మార్కులు సాధించిన వారు 36 మంది కాగా ఈ విజయానికి కారకులైన విద్యార్థిని విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని కళాశాల కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్, డైరెక్టర్ మర్రి సారంగపాణి, ప్రిన్సిపాల్ పెద్ది నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న తాటి

**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండల పరిధిలోని రింగిరెడ్డిపల్లి గ్రామంలో ఊకె వీరమ్మ, బజరు(లేటు) దంపతుల కుమారై వేణి వివాహా వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ బూర్గంపాడు, అశ్వారావుపేట ఎంఎల్ఏ, మాజీ తెలంగాణ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా వేణిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైటి రాజేష్, బైటి చిరుమప్ప, బైటి జోగులు, రాము, బైటి బాబురావు, కీసరి రాము, గడ్డం రాము, తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మితో నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలి




**ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు సాబీర్ పాషా చాతకొండ నూతన అడ్డా ప్రారంభం- జెండాఆవిష్కరణ**




**ప్రజాపక్షం/లక్ష్మీదేవిపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మహాలక్ష్మి పథకంతో నష్టపోయిన ఆటో, రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలని, నష్ట నివారణగా ప్రతి కార్మికుడికి నెలకు రూ.12వేలు పరిహారం అందించి ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ క్రాస్ రోడ్డులో ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన అడ్డా ఏర్పాటు చేశారు. అడ్డా ప్రారంభం సందర్భంగా ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో రవాణారంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జరుగుతున్న పోరాటాలకు కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ప్రజల సంక్షేమానికి అవసరమయ్యే చట్టాలు కాకుండా ఇబ్బందులకు గురిచేసే చట్టాలను తీసుకువస్తున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డు కొరకు ఉద్యమాల ఉధృతిని పెంచాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఆటో కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని, భీమా సౌకర్యం, పెన్షన్ పథకాలు అమలుచేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేయాలని యూనియన్ నాయకత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గెద్దాడి నగేష్, మాజీ కౌన్సిలర్లు భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, పి.సత్యనారాయణ చారి, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, యూనియన్ జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ, ఉపాధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, నాయకులు గాబ్రియేల్, ఎస్డి పాషా, గోవర్ధన్, సాయి, నరేష్, బాబూరావు, శ్రీనివాస గౌడ్, విజ్జి, బాబు రావు, చాతకొండ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/వైరా:** వైరాలోని తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాలలో ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సీట్లు తినిపించి సన్మానించారు. ఈ సందర్భంగా రాందాస్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున విద్యారంగానికి పెద్దపీఠ వేయడం జరిగిందని, నాణ్యతతో కూడిన భోజనంతో పాటు నాణ్యత కూడా విద్యను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమ, మండల కాంగ్రేస్ అధ్యక్షుడు వెంకటనర్సిరెడ్డి, అశోక్, పలువురు కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీనిధి విద్యార్థుల విజయకేతనం



**ప్రజాపక్షం/మధిర :** శనివారం విడుదలైన ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో శ్రీనిధి కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభకనబర్చి రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగం నందు ఆర్.శృతి 1000 మార్కులకు గాను 989 మార్కులు, ఎం.లహరి 986 మార్కులు, జి.సింధుజ 985, వి.దివ్య 981, ఎస్కే ముష్పిరాపిరు దోస్ 980 మార్కులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ వై.అనిల్‌కుమార్ నెహ్రూ తెలిపారు. మొదటి సంవత్సం ఫలితాల్లో ఎంపిసి విభాగం నందు పి.నందిని 470మార్కులకు గాను 467, పి.లాస్య 466, ఎం.ప్రణీత్ శర్మ 465, బిపైసి విభాగం నందు సిహెచ్. అనుష్క 440 మార్కులకు గాను 435, కె.జయశ్రీ 424, సీఈసి విభాగం నందు 500మార్కులకు గాను టి.సోని 450, పి.నేహా 444 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ఆయనతో పాటు కళాశాల అధ్యాపకులు అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో మధిర విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ మధిర :** రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియేట్ ఫలితాల్లో మధిర విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయిలో ర్యాంకులను సాధించారు. మధిర పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన రామిశెట్టి జోష్ణవ్‌కుమార్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 992/1000 మార్కులు సాధించి స్టేట్ 4వ ర్యాంకు సాధించాడు. ములకలపల్లి వెంకటరమణ కుమారుడు ములకలపల్లి రేవంత్ మణితేజ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 991/1000మార్కులతో రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించాడు. మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి నర్సింహారావు కుమారుడు కొత్తపల్లి జస్వంత్‌కుమార్, వంగవీడుకు చెందిన తోటపల్లి సుధాకర్ కుమారుడు చందు ఎంపిసి విభాగంలో 990/1000 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ఆంధ్రప్రభ మధిర స్టాఫ్ రిపోర్టర్ పాగి బాలస్వామి కుమారుడు పాగి శశాంక్ అత్యున్నతమైన ప్రతిభ కనబర్చి ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగం నందు 986/1000మార్కులు సాధించాడు. అదేవిధంగా మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి అత్యధిక మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసివిభాగం నందు ఎం.వర్ష 982/1000, తన్వీర్ ఖాన్ 942/1000. ఓకేషనల్ కోర్సులో కె.రేష్మ 957/1000, ఇటిలో సిహెచ్. త్రివిక్రమ్ 958/1000, ఓఏలో బి.శివరామరాజు 900/1000, ఓకేషనల్ సిఇసిలో జి.నవీన్ 828/1000, ప్రథమ సంవత్సరం ఎంపిసి నందు 453, బైపిసిలో లిహిత భరద్వాజ్ 428/440, సిఇసిలో గోవింద్ 450/500 సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బి.జైదాస్, అధ్యాపకులు అభినందించారు.

# రాష్ట్రస్థాయిలో గురుకుల విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ఏన్కూరు :** స్థానిక గురుకుల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. మొదటిసంవత్సరం ఎంపిసీ విభాగంలో తీర్థం శ్రీ వెంకట ఆంజనేయ అనే విద్యార్థి 470 గాను 468 మార్కులు సాధించాడు. ద్వితీయసంవత్సరం ఎంపిసీ విభాగంలో 1000 మార్కులకు 995 మార్కులు సాధించాడు. ఇరువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు పొందారు. మొదటి సంవత్సరం ఎంపిసీలో 43 మందికి 43 మంది ఉత్తీర్ణులైనారు. వీరిలో హృతిక్ కుమార్ 467, కళ్యాణ్ 466 మార్కులు సాధించారు. ద్వితీయసంవత్సరం ఎంపిసీలో 40 మందికి గాను 39 మంది ఉత్తీర్ణులైనారు. వీరిలో కె రోహిత్ 993, జి వెంకటేష్, 988 మార్కులు సాధించారు. ద్వితీయసంవత్సరం బైపిసిలో 21 మందికి గాను 21 మంది ఉత్తర్ణులైనారు. కె గోవర్ధన్ 988, కె సిద్దార్థ 987 ప్రధమసంవత్సరంలో బైపిసిలో 34 మందికి 33 మంది ఉత్తీర్ణులైనారు. వీరలో డి రాఘవేంద్ర, ఎస్ హరీష్‌లు 430, కె నాగవెంకట్, నిఖిల్ 429 మార్కులు సాదించి ప్రభంజనం సృష్టించారు. రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి, కళాశాల లెక్చరర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్‌లు ప్రారంభించిన డా.మట్టా




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని టెక్నో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ 45 రోజుల కోర్సు క్లాసులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ ముఖ్య అతిదిగా హాజరై మంగళవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డా.మట్టా మాట్లాడుతూ ప్రస్తుత విద్యావ్యవస్థలో ఇంగ్లీష్‌కు చాలా ప్రాముఖ్యత ఉందన్నారు, ఇంగ్లీష్ ద్వారా ప్రపంచంలో ఎక్కడైనా విద్యా, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఇంగ్లీష్ అనేది చదువులకు పునాది లాంటిదన్నారు. నియోజకవర్గ లో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి 45 రోజుల ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత కోచింగ్ క్లాసులను పర్యవేక్షిస్తున్న జొన్నలగడ్డ రాజు, మిత్ర బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, దొడ్డా శ్రీనివాసరావు, షరీఫ్, రామకృష్ణ, రామారావు, కళాశాల చైర్మన్ గాదె నర్సింహారెడ్డి, విజినరీ డైరెక్టర్ ఖమ్మంపాటి రామకృష్ణ, విజినరీ పాల్ సెట్ డైరెక్టర్ జె ఎస్ వి ప్రసాద్, అధ్యాపకులు మహ్మద్ రేష్మ, రజిత, గోపాలరావు, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** వైరాలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుండి 7వ తరగతి వరకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జయప్రకాష్ మాట్లాడుతూ పిల్లలకు గ్రాడ్యుయేషన్‌డే కార్యక్రమం ద్వారా మంచి ఉల్లాసాన్ని అందించడానికి ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. పిల్లలు ఇంత చిన్న వయసులోనే జనరల్ నాలెడ్జ్ సంబంధించిన విషయాలు నేర్చుకోవడం చాలా అద్భుతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి





**ప్రజాపక్షం/అశ్వాపురం:** రాష్ట్ర ప్రభుత్వం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, అశ్వాపురం విద్యార్థులు అన్ని గ్రూపులలో సత్తా చాటారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం 41.06శాతం ద్వితీయ సంవత్సరం 81శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బొమ్మగాని శిరీష 407/440 ఫస్ట్ ఇయర్ బైపిసి ప్రథమ స్థాయిలో నిలిచిందని, అదే విధంగా ద్వితీయ సంవత్సరంలో చిన్మయి 869/1000 గ్రామీణ ప్రాంతాల నుండి తక్కువ జిపిఏతో కళాశాలలో చేరిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులను సాధించారన్నారు. ప్రభుత్వ కళాశాలలో విద్యతో పాటు, చక్కని క్రమశిక్షణ, క్రీడా సంస్కృతిక రంగాలలో విద్యార్థులు రాణిస్తున్నారని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి సకల సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మీ పిల్లలను చేర్పించి వారి ఉన్నతికి తోడ్పడాలని కోరారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి ఉచితంగా విద్య బోధనతో పాటు స్కాలర్షిప్ సౌకర్యాన్ని అందిస్తున్నామని, ఈ విషయాన్ని విద్యార్థులు గమనించాలని కోరారు. కళాశాల రిజల్ట్స్ సందర్భంగా కళాశాల అధ్యాపకులందరినీ ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో త్రివేణి విజయఖేతనం




**ప్రజాపక్షం/భద్రాచలం :** విడుదలైన ఇంటర్ ఫలితాల్లో త్రివేణి కాలేజీ విద్యార్థులు విజయఖేతనం ఎగురవేశారు. మొదటి సం.లో ఎంపిసి విభాగంలో పి ఐశ్వర్య470 మార్కులకు గానూ 466మార్కులు, జి నాగసాయి యశ్వత్ 458, సిఇసిలో 500 మార్కులకు గానూ డి సిద్ధు 464 మార్కులు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా ద్వితీయ సం.లో ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గానూ సిహెచ్ కౌశిక్ 986 మార్కులు, పి అలేఖ్య974, బైపిసి విభాగంలో 892 మార్కులను కె సంధ్య కైవసం చేసుకున్నారు. అత్యధికంగా 400ల మార్కులు పైగా విద్యార్థులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలతో పాటు అధ్యాపకులకు యాజమాన్యం కోడూరి ప్రశాంతి, ప్రిన్సిపల్ శ్రీకాంత్‌ను అభినందించారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**-ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాలు**
**-అవగాహన సదస్సులో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** ప్రభుత్వం అమలు చేయనున్న భూ భారతి కొత్త ఆర్‌వోఆర్ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రఘునాథపాలెం రైతు వేదికలో రఘునాథపాలెం మండలానికి సంబంధించి భూ భారతి కొత్త ఆర్‌వోఆర్ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. భూమి ఎక్కడ, కొలతలు, అధునాతన జిపిఎస్ ప్రక్రియతో మరోసారి సర్వే చేపట్టి కొలతలు, హద్దులు శాశ్వతంగా నిర్ణయించడం ఆ తర్వాత యాజమాన్యం నిర్ధారించడం చేపట్టడం జరుగుతుందన్నారు. కొనుగోలు, రిజిస్ట్రేషన్ ద్వారా అయితే తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కానప్పుడు విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు. సాదాబైనామా దరఖాస్తులకు విచారణ చేసి సంబంధిత అందరికీ నోటీసులు జారీ చేసి ఆ తదుపరి నిర్ణయం తీసుకుంటారన్నారు. వారసత్వం ద్వారా భూమి ఉంటే కుటుంబ సభ్యులంతా ఒప్పుకుంటే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. 12 ఏళ్లుగా పోజిషన్‌లో ఉండి సమగ్ర విచారణ చేపట్టి నిజంగా పేదవా రైతే పట్టాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములకు సంబంధించి జాయింట్ సర్వే చేపట్టి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. నిషేధిత భూముల విషయంలో స్థలం విస్తీర్ణం, పట్టా అన్ని ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేటప్పుడు తప్పులు చేస్తున్నట్లు వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్‌లో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయంలో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రమంతా ఒకేలా కాకుండా విభిన్న ప్రాంతాలకు వేర్వేరు సమస్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. అవగాహన సదస్సులో రైతులు ఇచ్చే ప్రతి సూచన, సలహాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. రైతులు, భూ యజమానులు సంతోషంగా ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. కౌలు రైతుల విషయంలో ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి కొత్త ఆర్‌వోఆర్ చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉందన్నారు. ఆర్డీవో నిర్ణయాన్ని కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయాన్ని ల్యాండ్ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చునన్నారు. 2020 ధరణి రికార్డు ప్రమాణికంగా తీసుకోనున్నట్లు ఆ తర్వాత ఎప్పటికప్పుడు రికార్డును మార్పులకు అనుగుణంగా అప్‌డేట్ చేయనున్నట్లు తెలిపారు. రికార్డుల్లో ఉన్న తప్పులకు, సమస్యల సవరణకై చట్టం వచ్చిన ఏడాది లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. గత చట్టానికి భిన్నంగా మెరుగైన చట్టం భూ భారతి చట్టమని ఆయన తెలిపారు. ఆర్డీవో జి. నర్సింహారావు భూ భారతి కొత్త ఆర్‌వోఆర్ చట్టం గురించి చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదాబైనామా, క్రమబద్ధీకరణ, మ్యూటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు, ఖాతాలు, సమర్ధ అధికారి అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో అశోక్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాల సాధనకు జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న సాగు భూములకు గోదావరి జలాలు సాదించడం కోసం ఈనెల 25న కొత్తగూడెంలో జరిగే జిల్లా సదస్సు, ప్రదర్శన లో జిల్లా రైతులు, ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రాజెక్ట్ నిర్మించి జిల్లా రైతాంగానికి సాగునీళ్ళు ఇవ్వకుండా నీటిని తరలిస్తే సిపిఎం చూస్తూ ఊరుకోదని అన్నారు. సిపిఎం నిర్వహించిన అనేక పోరాటాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న సాగు భూములన్నింటికీ గోదావరి జిల్లాల సాధనకోసమేనని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సాగు భూములు తీసుకుంటారు. కానీ వారికి సాగునీరు ఇవ్వడానికి మాత్రం ప్రభుత్వం ఇష్టపడటం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో ఉన్న మంత్రుల ప్రయోజనాల కోసం ప్రాజెక్ట్ డిజైన్లు మార్చడం వల్ల కొత్తగూడెం నియోజకవర్గం కిన్నెరసాని ప్రాజెక్టు నుండి రోల్లపాడు రిజర్వాయర్ ద్వారా ఇల్లందు నియోజకవర్గానికి రావలసిన సాగు నీరు రాకుండా కుట్ర జరిగిందని విమర్శించారు. అదే విధంగా సీతారామ ప్రాజెక్టు కాలువ ప్రవహించే మండలాల్లో ఉన్న చెరువులకు అనుసంధానం చేసి జిల్లాలో ఉన్న సాగు భూములన్నింటికీ గోదావరి జలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటాల రూపకల్పనకు జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని రాజకీయాలకతీతంగా రైతులు కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, ఎం.జ్యోతి, కొలగాని బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ బాటలో ముందుకు సాగాలి

**మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్య**



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** మార్క్ లిస్ట్ మహోపాధ్యాయులు రష్యా విప్లవ సాధకుడు కామ్రేడ్ లెనిన్ ఆశయాల బాటలో కార్మిక వర్గం ముందుకు సాగాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. లెనిన్ 155 వ జయంతి కార్యక్రమాన్ని మాస్ లైన్ పార్టీ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ అధ్యక్షతన మంగళవారం రైటర్ బస్తీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రష్యా దేశంలో జార్ ప్రభుత్వాన్ని కూల్చి, కార్మిక వర్గ రాజ్యాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. లెనిన్ తన జీవితకాలంలో 10 సంవత్సరాల పాటు ప్రవాసంలో ఉండి విప్లవం కోసం కృషి చేశారని అన్నారు. ఆయన నిరంతరం రష్యాలో విప్లవ విజయవంతం కోసం అహర్నిశలు శ్రమించాడని, లెనిన్ ఎన్నో గొప్ప రచనలను చేశాడని, లెనిన్ 1916 లో రచించిన సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ పుస్తకం ఎంతో విలువైనదని అన్నారు. నేటి కాలంలో లెనిన్ రచించిన రచనలు ఆయన అనుసరించిన మార్గము భారత దేశంలో కార్మిక వర్గం తప్పనిసరిగా అనుసరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. రష్యాలో విప్లవం విజయవంతం తో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో వెనుకబడిన దేశాలు విప్లవం విజయం కోసం కృషి చేశాయని అన్నారు. భారతదేశంలో విప్లవ విజయవంతం కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ లెనిన్ బాటలో ముందుకు సాగుతుందని తెలిపారు. 1969లో లెనిన్ జయంతి రోజునే భారత దేశంలో రివిజినిజం నయా రివిజినిస్టు పార్టీలకు వ్యతిరేకంగా సిపిఐ ఎంఎల్ పార్టీ ఆవిర్భించిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు, టీయుసిఐ జిల్లా నాయకులు ఎం.రాజశేఖర్, పోశం జోహార్ లాల్, రాజేశ్వరి, సునీత, నరసింహ, గంగా, కవిత, భగవాన్, చంద్రకళ, లక్ష్మి, విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో కస్తూరిబా ప్రభంజనం





**ప్రజాపక్షం/చంద్రుగొండ:** రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో స్థానిక కస్తూరిబా పాఠశాలలో 95శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో 35 మంది పరీక్షలు వ్రాయగా 33 మంది విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 42 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎన్ వెంకటలక్ష్మి ద్వితీయ సంవత్సరంలో 1000మార్కులకు గాను 910 మార్కులు సాధించి పాఠశాలలో ఫస్ట్ ర్యాంకు సాధించారు. మొదటి సంవత్సరంలో జి రాణి ఎంపిహెచ్ డబ్ల్యూ గ్రూపులో 500 మార్కులకు గాను 469 మార్కులతో మొదటి ర్యాంకులో ఉన్నారు. అదే విధంగా మీ రాజేశ్వరి సీఈసీ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను 431 మార్కులతో మొదటి ర్యాంకు సాధించారు. ఏ శ్రావణి మొదటి సంవత్సరం సిఇసి గ్రూప్‌లో 1000 మార్కులకు గాను 894 మార్కులతో మొదటి ర్యాంకులో ఉన్నారు. ఈ విద్యార్థులను కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కవిత సిబ్బంది దేవి స్వాతి తదితరులు అభినందించారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలం లోని మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల జుజ్జలరావుపేట గ్రామంలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఫోటోతో క్యాలెండర్ మండల ఎంఈఓ వీరస్వామి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రవీందర్ రెడ్డి చే ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ,విద్యార్థి తల్లిదండ్రులు ,ఎస్ఎంసి చైర్మన్ సుభద్ర,గ్రామ సెక్రెటరీ రవిశంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు ఉపాధ్యాయులు యాకయ్య సునీత వీరబాబు పద్మ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఇఓ మాట్లాడుతూ... గవర్నమెంట్ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పనిచేస్తున్నాయని దీనిని ప్రతి తల్లి దండ్రులు గమనించి మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మాట్లాడారు. తదనంతరం పాఠశాల విద్యార్థులందరికీ ప్రోగ్రెస్ కార్డులు అందించడం జరిగినది.

## ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ అంగన్వాడి సెంటర్లో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు, సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కవిత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు 1000 రోజుల ప్రణాళికను అవలించాలని తెలియజేశారు. వెయ్యి రోజుల ప్రణాళికను గురించి వివరిస్తూ గర్భ నిర్ధారణ అయిన కాలము నుంచి 1000 రోజులు క్రమం తప్పకుండా పౌష్టి కారం తీసుకోవడం తల్లి ఆరోగ్యానికి, శిశువు ఆరోగ్యానికి ఎంతో ప్రాముఖ్యమైనదని, శిశు శారీరక అభివృద్ధికి, మానసిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందని, పిల్లలు మంచిగా చదువుకోవాలని, ఆటపాటల్లో ముందుండాలని కోరుకుంటాము పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఈ వెయ్యి రోజుల ప్రణాళిక ఎంతో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ అంగన్వాడిల పౌష్టికాహార సేవలను వినియోగించుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని, నేటి చిన్నారుల ఆరోగ్య ఎదుగుదలే భవిష్యత్తులో సమాజ ఆరోగ్య అభివృద్ధికి బాటలు వేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కవిత, ఏసిడిపిఓ ఉదయశ్రీ,అంగన్వాడి సూపర్వైజర్స్ పెద్ద సావిత్రి, చిన్న సావిత్రి, బాలింతలకు చీరలు అందజేసిన తాత జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ పప్పుల కవిత, ఉప్పల గీత సాలె విజయరాణి, గుర్రం మాధురి, పూజల కేతమ్మ,ఏఎన్ఎం సరోజిని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సైదమ్మ, కవిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారూ..
## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి సారూ..




**ప్రజాపక్షం/చంద్రుగొండ:** మేము కూలినాలి చేసుకొని పూరి గుడిసెల్లో జీవనం కొనసాగిస్తున్నామని మా యందు దయ వుంచి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మద్దుకూరు గ్రామస్తులు కోరుతున్నారు. మంగళవారం వారి పూడి గుడిసెల ముందు నిలుచుని ఎమ్మెల్యేని వేడుకొన్నారు. మద్దుకూరు పంచాయితీకి 42 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని, వాటిల్లో మాకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మద్దుకూరు గ్రామాన్ని సందర్శించినప్పుడు మాకు ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, హామీని అమలు చేయాలని అర్హులైన లబ్దిదారులు రాయల దుర్గ, రాజమ్మ చెందిలి, మరియమ్మ మౌనిక, సునీత, కవిత, శారద, నాగమణి తదితరులు పాల్గొన్నారు.